ప్రజాశక్తి

శుక్రవారం 26 ఏప్రిల్ 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

విపిఆర్..విఎస్ఆర్..కో(ఓ)ట్లాట..!

-అడిగిందిచ్చి.. నేతల కొనుగోళ్లు

-గెలుపే ధ్యేయంగా వ్యూహాలు

-ఇద్దరికీ ప్రతిష్ఠాత్మకం

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నెల్లూరులో వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు.. ఎంతిచ్చినా తీసుకోండి..ఓటు మాత్రం వైసిపికి వేయండి" - నెల్లూరులో వేణుంబాకం విజయసాయిరెడ్డి "ఏ 2 విజయసాయిరెడ్డి ఓటుకు రూ.10 వేలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు..అది అంతా ప్రజల డబ్బు తీసుకోండి...ఓటు మాత్రం కూటమి అభ్యర్థులకు వేయండి" - పొదలకూరు సభలో నారా చంద్రబాబునాయుడు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,...వైసిపి అభ్యర్థి వి. విజయసాయిరెడ్డిలు మధ్య ఎన్నికల యుద్ధమే సాగుతోంది. ప్రతి చోటా ఇద్దరు నేతలు మాట్లాడుతోన్న మాటలు రానున్న రోజుల్లో రాజకీయాలు ఎలా ఉంటాయోనని భయం ఇతర పార్టీల్లో కనిపిస్తోంది. నెల్లూరు పార్లమెంట్ ఎన్నికల్లో వందల కోట్ల రూపాయలతో ఓట్లు ఆట ఆడుతున్నారు. ఇద్దరి నేతలకు ఇది ప్రతిష్ఠాత్మంగా మారింది..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఎపి రాజకీయాల్లో నేడు నెల్లూరు పార్లమెంట్ ఉత్కంఠ రేపుతోంది. ప్రతి సారి జరిగే ఎన్నికలు వేరు. ఇప్పుడు జరుగుతోన్న ఈ ఎన్నికలు వేరులా కనిపిస్తోంది. టిడిపి, వైసిపి అభ్యర్థులు కసితో పనిచేస్తున్నారు. అందుకోసం దేనికైనా సై అంటున్నారు. రెండు నెలల వరకు వైసిపి అభ్యర్థిగా ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇప్పుడు టిడిపి అభ్యర్థిగా మారారు. విశాఖపట్నంలో ఉన్న విజయసాయిరెడ్డిని నెల్లూరుకు పంపారు. వైసిపి వీడి టిడిపిలో చేరిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఈ పోటీని సీరియస్‌గా తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి సైతం గెలిచి తీరాలి అనేలా ముందుకు పోతున్నారు. దేనికి బెదరడం లేదు. ఎంతఖర్చు అయినా, ఏం చేసినా గెలిచి తీరాలనే ఉద్దేశంతో ఉన్నారు. ఎంపి అభ్యర్థిగా కొంత ఖర్చు అవుతుందని భావించి పోటీకి వచ్చిన ఆయన పరిస్థితులు తారుమారు కావడంతో అంతా తానై వ్యవహరిస్తున్నారు. ఇటీవల నెల్లూరులో జరిగిన ఓ సమావేశంలో వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి అసక్తికర వ్యాఖ్యలు చేశారు. వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి సిద్ధమయ్యారని పేర్కొన్నారు. జిల్లాలోని ఎనిమిది నియో జకవర్గాల్లో వైసిపి సీనియర్ నేతలను, ఎంపిటిసి, సర్పంచ్‌లు ఎవరి అందుబాటులో ఉంటే వారికి తమ వైపు తిప్పుకుంటారు. వారి అవసరాలు ఏమిటో తెలుసుకొని అందుకు అనుగుణంగా

▶ 2లో

పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న వేమిరెడ్డి

పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయసాయిరెడ్డి

పటిష్టంగా ఎన్నికల కోడ్ అమలు

కలెక్టర్ ఎం. హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ ఎన్నికల పరిశీలకులకు వివరించారు. గురువారం స్థానిక ఎన్నికల కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వ్యయ పరిశీలకులు, సాధారణ పరిశీలకులతో కలెక్టర్, ఎస్‌పి సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఎం. హరినారాయణన్ ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను, జిల్లా భౌగోళిక పరిస్థితిని పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా పరిశీలకులకు వివరించారు. నెల్లూరు పార్లమెంటరీ నియోజ కవర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒకటిన్నర నియోజకవర్గం తిరుపతి పార్లమెంటు పరిధిలో ఉన్నా యన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఓటర్లు 20,59,546 మంది ఉండగా పురుషులు 10,07,444 మంది, 10,51,891 మంది మహిళా ఓటర్లుగా ఉన్నారని వివరించారు. పూర్తిస్థాయి ఓటర్ల వివరాలు మరి కొద్ది రోజుల్లో

▶ 2లో

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

రూ.19.88లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు : ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసు యంత్రాంగా పటిష్టమైన చర్యలు చేపట్టిందని, అందులో భాగంగా జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో , నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు తనిఖీలు ముమ్మరం చేశామని ఎస్‌పి ఆరీఫ్ తెలిపారు. గురువారం పోలీసు సిబ్బంది, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది నిర్వహించిన తనిఖీలల్లో తగిన రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న చిన్నబజార్ పరిధిలో రూ. 3,19,990/-,నవాబ్ పేట పరిధిలో రూ.1,55,000/-, సంతపేట పరిధిలో రూ.4,42,000/-, వేదాయపాలెం పరిధిలో రూ. 3,00,000/-, మనుబోలు పరిధిలో రూ.1,20,000/-, వి.వి.పాలెం పరిధిలో రూ. 6,51,330/- నగదు పోలీసులు స్వాధీనం చేసు కున్నట్లు వెల్లడించారు. ఎటువంటి రశీదులు, ఆధారాలు లేకుండా

▶ 2లో

నేడు బాలకృష్ణ రోడ్ షో..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : సినీ నటులు, హిందూపురం ఎంఎల్‌ఎ నందమూరి బాలకృష్ణ నేడు రోడ్‌షో నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు కందుకూరు నియోజకవర్గంలో గుడ్లూరు వద్ద జరిగేసభలో మాట్లాడతారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు నెల్లూరు చేరుకుంటారు. నవాబుపేట నుంచి వేదాయపాళెం వరకు రోడ్ షో నిర్వహించడానికి పోలీసుల అనుమతి కోరారు. నెల్లూరు రూరల్, నెల్లూరు సిటి నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. బాలకృష్ణ రోడ్ షోకు టిడిపి, నేతలు బాలకృష్ణ అభిమానులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పి.నారాయణ, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పాల్గొననున్నారు.

బాలకృష్ణ

ప్రతి విద్యార్థీ క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి ▶ 3లో

రేపు జిల్లాకు చంద్రబాబునాయుడు రాక ▶ 8లో

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : కాంగ్రెస్ ▶ 4లో

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : మరోసారి జగన్మోహన్‌రెడ్డి మాయమాటలు విని ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ విధ్వంసం తప్పదని ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి సౌజన్య పేర్కొన్నారు. మండలం లోని కలవళ్లలో మూడో రోజు ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి మినీ

▶ 2లో

ప్రచారం నిర్వహిస్తున్న ఇంటూరి సౌజన్య

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-ఉదయగిరి : మామయ్య మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలుపుతోనే మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధి సాధ్యప డుతుందని గడపగడప కార్యక్ర మంలో ఎంఎల్‌ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోడలు మేకపాటి నిహారికరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని దిలార్ బావి వీది, షబ్బీర్ కాలనీ గడపగడపకు వెళ్లి విస్తృత పర్యటన చేపట్టారు. ప్రతి గడపలో మహిళలు ఆమెకు బ్రహ్మరథం పడుతూ మద్దతు

▶ 2లో

ప్రచారం నిర్వహిస్తున్న నిహారికరెడ్డి

ముగిసిన నామినేషన్ ఘట్టం..!

అసెంబ్లీకి 230 మంది, 283 సెట్లు - పార్లమెంట్‌కు 29 మంది

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ ఘట్టం గురువారంతో ముగిసింది. నామినేషన్ చివరి రోజు కావడంతో సాయంత్రం 5గంటల వరకు నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా వ్యాపితంగా పార్లమెంట్‌కు 29 మంది నామినేషన్ దాఖలుచేశారు. ఎనిమిది అసెంబ్లీ నియోకవర్గాలకు 230 మంది అభ్యర్థులు, 283 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారు. నేడు నామినేషన్లు పరిశీలన జరుగుతుంది. 29న నామినేషన్లు తిరస్కరణ, అదే రోజులు గుర్తుల కేటాయింపు, పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు.

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తరుపున నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్ ప్రక్రియ ముగిసింది. నామినేషన్ చివరిరోజు పెద్ద ఎత్తున దాఖలు చేశారు. చివరి రోజు అసెంబ్లీకి 98 మంది, 113 సెట్లు దాఖలు చేశారు. నెల్లూరు పార్లమెంట్‌కు మొత్తం 29 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. చివరి రోజు కావడంతో సాయంత్రం

పటిష్టంగా ఎన్నికల కోడ్ అమలు

మొదటి పేజీ తరువాయి

వస్తాయన్నారు. 1444 పోలింగ్ లోకేషన్లు, 2470 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 14,657మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారన్నారు. వారిని ఎన్నికల విధులకు వినియోగిస్తున్నామన్నారు. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు, వలంటీర్లను ఎన్నికల విధుల్లో వినియోగించడంలేదని తెలిపారు. గత ఎన్నికలలో 79శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి 85శాతం పోలింగ్ శాతం పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కనీస మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. టెంటు, తాగునీరు, క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వద్ధులు, వికలాంగుల కోసం ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపులు, ప్రతి పోలింగ్ లోకేషన్‌కు ట్రై సైకిల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వారికి సహాయం కోసం ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్‌ను వినియోగిస్తున్నామన్నారు. 85 సంవత్సరాలు దాటిని వద్ధులకు, దివ్యాంగుల కోసం ప్రతి గ్రామంలో రవాణా సౌకర్యం కోసం ఒక ఆటోను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికలలో వివిధ సెక్షన్ల క్రింద 1514 కేసులు పోలీసులు నమోదు చేశారని, 29 లక్షల విలువైన మద్యం, రూ.1.22 కోట్లు నగదు, ఉచితాలకు ఎంపిక చేసిన రూ.1.71 కోట్ల విలువైనవి గత ఎన్నికలలో సీజ్ చేసినట్లు చెప్పారు. ఎన్నికల పటిష్ట నిర్వాహణకు 16మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. ఇప్పటివరకు 450 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించా మన్నారు. అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఎన్నికల నిర్వహణ లో పారదర్శకత కోసం రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించామన్నారు. వెబ్ కాస్టింగ్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశామని, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీమ్‌లను నియమించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జనరల్ అబ్జర్వర్స్ రామ్ కుమార్ గౌతమ్, నితిన్ సింగ్ బాధురియా, కరే గౌడ, పోలీస్ అబ్జర్వర్ అశోక్ పి దుదే, ఎన్నికల వ్యయ పరిశీలకులు జ్యోతి మోయ్ బైలింగ్, కంచన్ రామ్ మీనా, ప్రసాద్ దత్తాత్రేయ, ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్,డి ఆర్ఒ లవన్న, ఏఎస్‌పి సిహెచ్ సౌజన్య పాల్గొన్నారు.

రూ.19.88లక్షల నగదు స్వాధీనం

మొదటి పేజీ తరువాయి

సంగం పరిధిలో 16 బండిల్స్, రూ.9,60,000/- విలువ గల కర పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. బాలాజీనగర్ పోలీసు స్టేషణ్ పరిధిలో 15, బిట్రగుంట పరిధిలో 30, ఎఫ్‌జె వాష్ 1500 లీటర్లు, ఎస్ఈబి 2750 మద్యం బాటిల్స్‌ను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించి సీజ్ చేశామన్నారు. పేకాట స్థావరంపై దాడులు చేసి కె.పి పోర్ట్ పరిధిలో ఒకరిని అదుపులోకి తీసుకొని నగదురూ. 8750/- నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

మొదటి పేజీ తరువాయి

మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంచారు. మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో టిడిపి కూటమి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు.పార్టీ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

మొదటి పేజీ తరువాయి

వైసిపికే అంటూ వారి సంపూర్ణ మద్దతు మహిళ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచికి మారుపేరు ఉదయగిరి నియో జకవర్గం అభివృద్ధే ధ్యేయంగా ప్రజల మద్దతు కోసం ఎన్నికల్లో పోటీ చేస్తున్న తమ మామయ్య మేకపాటి రాజగోపాల్ రెడ్డికి, ఎంపిగా పోటీచేస్తున్న విజయసాయి రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, సర్పంచ్ లు కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణంపల్లి సర్పంచ్ అక్కి ప్రమీల వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్చి ఎస్ధాని, యువ నాయకులు కల్లూరి రాజారెడ్డి, ఉప్పుటూరి శ్రీనివాసులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విపిఆర్..విఎస్ఆర్..కో(ఓ)ట్లాట..!

మొదటి పేజీ తరువాయి

వ్యవహరిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. జిల్లా వ్యాపితంగా టిడిపిలో ఉన్న అంసతృప్తి వాదులకు ఆయన పిలిచి మాట్లాడి చక్కబెడుతున్నారు. టిడిపి నాయకత్వం కాకుండా ఆయన ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి, కలియ తిరుగుతున్నారు. చంద్రబాబునాయుడు వేమిరెడ్డికి ఇక్కడ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. తొలుత కొంత బడ్జెట్ అనుకున్నా నాలుగో విడత పోలింగ్ కావడంతో అది రెట్టింపు అయినట్లు తెలుస్తోంది. ఎంత ఖర్చు అవుతోంది. ఎక్కడ ఆగుతుందో కూడా తెలియకుండా ఎన్నికల ఖర్చులున్నట్లు సమాచారం. విజయసాయిరెడ్డి ఏమీ తక్కువ తినలేదు. వైసిపిలో జగన్ తరువాత నేతగా పేరున్న ఆయన నెల్లూరు స్థానం నుంచి గట్టి ప్రయత్నమే చేస్తున్నారు. విజయవాడ, విశాఖపట్నం, ఢిల్లీ నుంచి తన బృందాలను దింపి వ్యూహరచన చేస్తున్నారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేస్తున్నారని తెలుస్తోంది. జిల్లాలోని ప్రతి బూత్‌కీ జగనన్న సైన్యం పేరుతో ఇద్దరి సిబ్బందికి జీతాలిచ్చి నియమించారు. వారి ద్వారానే అంతా జరపాలని చూస్తున్నట్లు తెలిసింది. ఇంటింటికి వెళ్లి జాబితాలు తయారు చేస్తున్నారు. గ్రామాల్లో నేతలు, ముఖ్యకార్యకర్తలు, నగరంలోని డివిజన్ నేతలు, కార్యకర్తలకు విజయసాయిరెడ్డి భరోసా కల్పించారని తెలుస్తోంది. మిమ్మల్ని నేను చూసుకుంటా, నాకు అండగా ఉండడం అంటూ పెద్ద ఎత్తున సాయం చేస్తున్నారు. అలిగిన నేతలను విజయసాయిరెడ్డి ఇంటికి వెళ్లి సముదాయిస్తున్నారు. ఇటీవల పొదలకూరు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏ2గా విజయసాయిరెడ్డిని నెల్లూరుకు పంపారని, ఇక్కడ ఒక్క ఓటును రూ.10వేలు ఖర్చు పెట్టి కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. డబ్బులు తీసుకోవాలని ఓటు మాత్రం టిడిపికే వేయాలని కోరారు. వేమిరెడ్డి, విజయసాయిరెడ్డి ఒకప్పుడు మంచి మిత్రులు రాజకీయాల్లో ఇవి పనిచేయవు. ఇద్దరు ఆర్థికంగా బలమైన వ్యక్తులు కావడంతో నెల్లూరు పార్లమెంట్‌ను అత్యంత ఖరీదైన నియోజకవర్గంగా మార్చేశారు. ఎన్ని వందల కోట్లు ఖర్చు చేస్తారోననే భయం అందరిలో కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో ఇంత ఖరీదైనవి ఇవేనని. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలంటే భయపడే పరిస్థితులు వస్తాయని అంటున్నారు. రాష్ట్రం దృష్టి నెల్లూరుపైనే ఉంది. ఎన్ని వందల కోట్లు ఖర్చుపెట్టినా...ఓట్లు సాధించాలనే ఒకే ఒక టార్గెట్ ఇద్దరు నేతల్లో కనిపిస్తోంది. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ఏ విషయంలో పోటీపడే అభ్యర్థి కారని అనుకున్న సమయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విజయసాయిరెడ్డిని నియమించి తాడో పేడో తేల్చుకుంటామంటున్నారు. ఏం జరుగుతుందో చూడాలి.

ముగిసిన నామినేషన్ ఘట్టం..!

మొదటి పేజీ తరువాయి

వరకు కొనసాగింది. నెల్లూరు పార్లమెంట్‌కు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైసిపి అభ్యర్థి విజయసాయిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా కె.రాజు నామినేషన్ వేసిన ప్రముఖుల్లో ఉన్నారు. సర్వేపల్లి నుంచి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వైసిపి నుంచి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఇండియా బ్లాక్ అభ్యర్థి నామినేషన్ వేశారు. నెల్లూరు సిటీ నుంచి సిపిఎం అభ్యర్థిగా మూలం రమేష్, టిడిపి పి.నారాయణ, కాంగ్రెస్ ఖలీల్ నామినేషన్ వేసిన వారిలో ఉన్నారు. కోవూరు నుంచి వైసిపి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, టిడిపి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఇండియా బ్లాక్ అభ్యర్థి కిరణకుమార్‌రెడ్డి, నెల్లూరు రూరల్ నుంచి టిడిపి నుంచి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వైసిపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి ఫయాజ్ నామినేషన్ వేశారు.

కావలి నుంచి టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, వైసిపి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థి పసుపులేటి సుధాకర్ నామినేషన్ వేశారు. కందుకూరు నుంచి టిడిపి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, వైసిపి బుర్రా మధుసూధన్‌యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థి గౌస్‌మొహిద్దీన్, ఉదయగిరి టిడిపి నుంచి కాకర్ల సురేష్, వైసిపి మేకపాటి రాజారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి అనిల్‌కుమార్‌రెడ్డి, ఆత్మకూరు టిడిపి నుంచి ఆనం రామనారాయణరెడ్డి, వైసిపి మేకపాటి విక్రమ్‌రెడ్డి, కాంగ్రెస్ చేవూరు శ్రీధర్‌రెడ్డి నామినేషన్ వేసిన వారిలో ఉన్నారు. నేడు నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. 29న నామినేషన్ ఉప సంహరణ తర్వాత తుది జాబితా విడుదల చేస్తారు.

నేడు గుడ్లూరుకు హీరో బాలకృష్ణ రాక

ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లూరు

సినీ హీరో, హిందూపురం ఎంఎల్‌ఎ నందమూరి బాలకష్ణ శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గుడ్లూరు రానున్నారు. గుడ్లూరులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలు పరిరక్షించాలని కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎఎస్‌పి కె శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం గుడ్లూరు పోలీస్టేషన్‌ను ఆయన సందర్శించారు. కందుకూరు డిఎస్‌పి శ్రీనివాసులు, సిఐ బివి సుబ్బారావు, ఎస్సై లక్ష్మణ రావు తో పరిస్థితులపై సమీక్షించారు. గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో పరిసరాలను ఎఎస్‌పి పరిశీలించారు. ఎక్కడ ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎఎస్‌పి పోలీసు అధికారులకు సూచించారు. సినీ హీరో బాలకష్ణ స్థానిక హైస్కూల్ గ్రౌండ్లో కావలి నుంచి గుడ్లూరు

చేరుకుని హెలికాప్టర్లో దిగే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. గుడ్లూరు మెయిన్ బజార్‌లో బాలకష్ణ పర్యటించే ప్రాంతంలో భద్రత ఏర్పాట్లు గురించి పోలీస్ అధికారులు చర్చించారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు

చాకిచెర్ల పంచాయతీలోని తూర్పు సంఘానికి చెందిన మానికల వెంకటేశ్వర్లు, చిలకపాటి సురేష్, ఇడింపల్లి వెంకటేశ్వర్లు, మల్లవరపు కష్ణ, పొట్లూరి పెంచలయ్య, సుబ్రహ్మణ్యం, మల్లవరపు వెంకటేశ్వర్లు, పొన్నూరి నాగయ్య, అన్నం చెంచయ్య, చేవూరి శేషయ్య, చేవూరి బాబు, పొట్లూరి చెంచయ్య, పొట్లూరి తిరుపతయ్య, నంబూరి కలగయ్య తదితరులు గురువారం వైసిపిని వీడి కందుకూరు నియోజకవర్గ టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరారు. .గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, సుదర్శి సాంబయ్య, పాయలపాటి శ్రీను, చిలకపాటి శ్రీను, మిరియం భాస్కర్ ఆధ్వర్యంలో వీరంతా పసుపు కండువాలు కప్పుకున్నారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుదర్శి శ్రీను, జువిగుంట యలమంద, ఎందేటి శీను, రఘు, మట్టెపు రామకష్ణ, సన్నెబోయిన సుబ్బారావు పాల్గొన్నారు.

కొండి కందుకూరులో..

మండలంలోని కొండికందుకూరు నియోజకవర్గ టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుకి మద్దతుగా గ్రామంలోని ఎస్‌సి కాలనీ వాసులు గురువారం టిడిపిలో చేరారు.కాలనీకి చెందిన మెండా గోవిందు, వెంకటేశ్వర్లు, భాస్కర్, నాగార్జున, మాల్యాద్రి, ప్రసాద్, కొండయ్య,ఎం వెంకటేశ్వర్లు, సుదర్శి

రామకష్ణ, దాసరి గిరిబాబు తదితరులకు, నాగేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అలాగే పలుకూరు గ్రామానికి చెందిన పోకూరు వెంకటేశ్వర్లు కూడా వైసీపీని వీడి టిడిపిలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నాదెళ్ల వెంకట సుబ్బారావు, పార్టీ నాయకులు ఈదర నరసయ్య ఉన్నారు.

'ప్రకాశం'లో ధ్యాన శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు : ప్రతినిత్యం ధ్యానం సాధన చేయడం వల్ల ఒత్తిడి తగ్గడం, దష్టి పదును పెరగడం, జ్ఞాపకశక్తి మెరుగు పడుతుందని ప్రముఖ ధ్యాన మాస్టర్ సాయిరాం పేర్కొన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లమా విద్యార్థులతో సాయిరాం గురువారం ధ్యాన అభ్యాసన చేయించారు. ప్రతిరోజు ధ్యానం చేస్తే మెదడులో సెరిబ్రల్ కార్టెక్స్ మందంగా అవు తుందన్నారు. తద్వారా విద్యార్థుల శ్రద్ధ మరియు జ్ఞాపకశక్తి మెరుగు పడు తుందన్నారు. కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్. తమ విద్యార్థుల మానసిక ఉల్లాసం కొరకు సాయిరాం గారితో ప్రతిరోజు ధ్యాన సాధన తరగతులను నిర్వహించే కార్యాచరణ రూపొందించామన్నారు. బాయ్స్ హాస్టల్ వార్డెన్ ఓ.రజిని కాంత్ పాల్గొన్నారు.

కళ్యాణమహోత్సవానికి ఎంఎల్‌ఎలు హాజరు

ప్రజాశక్తి-కిందుకూరు : పట్టణంలోని పెద్ద బజార్ రామాలయంలో జరుగుతున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్‌రెడి, కందుకూరు నియోజకవర్గ వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు పట్టణంలోని ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-కందుకూరు

మండలం మాజీ జెడ్పిటిసి కాపులూరు సుబ్బరాయుడు, గుడ్లూరు ఎక్స్ సర్పంచ్ కాపులూరి మధుసూదన్ టిడిపిని వీడి వైసిపిలో చేరారు. కందుకూరు నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, జూపూడి ప్రభాకర్ రావు సమక్షంలో వైసిపిలో చేరారు.

టిడిపి వినూత్న ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం :కందుకూరు నియోజకవర్గం టిడిపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు తరఫున మండలంలోని పెద్దపవనిలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గురువారం జనసేన నాయకులతో కలిసి పంచాయతీలోని చర్చి సెంటర్లో ప్రచారం చేశారు. సిలిండర్లను రిక్షా మీద పెట్టి తెలుగుదేశం ప్రభుత్వం వస్తే సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఇంటికి తిరిగి నాయకులు వివరించారు. రానున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావుని, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సయ్యద్ నాయక్, జనసేన నాయకులు మనోహర్, టిడిపి నాయకులు రామిశెట్టి మాలకొండయ్య, షేక్ రఫీ, కొండలరావు ధనము మధు ఉన్నారు.

డిగ్రీ పరీక్షల్లో నలుగురు డిబార్

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలల్లో గురువారం జరిగిన డిగ్రీ సెమిస్టర్ పరీక్షల్లో నలుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు వర్సిటీ పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ ఆర్ మధుమతి ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం జరిగిన డిగ్రీ ఐదో,ఆరవ సెమిస్టర్ పరీక్షల్లో మొత్తం 5573 మంది విద్యార్ధులు గాను 5032 మంది విద్యార్థులు హాజరు కాగా 541 మంది గైర్హాజర య్యారు.జవహర్ భారతి డిగ్రీ కళాశాల కావలిలో ఒక విద్యార్థి డిబార్ అయ్యారు. మధ్యాహ్నం జరిగిన నాల్గవ సెమిస్టరు పరీక్షలో మొత్తం 703 మంది విద్యార్థులకు గాను 659 మంది హాజరు కాగా 44 మంది గైర్హాజయ్యారు.శ్రీ వేంకటేశ్వర డిగ్రీ కళాశాల నెల్లూరులో ఒక విద్యార్థి,జవహర్ భారతి డిగ్రీ కళాశాల కావలిలో ఇద్దరు డీబార్ అయినట్లు తెలిపారు.

సొంతింటి కల నెరవేరుస్తా

ప్రచారంలో నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన సాగించిందని, పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను తొలగించడంతోపాటు, నిరుపేదలకు నిర్మించిన ఇళ్లను కూడా ఇవ్వకుండా మోసం చేసిందని, టిడిపి అధికారంలోకి రాగానే పేదవారి సొంతింటి కల నెరవేరుస్తానని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో..ఆయన స్థానిక నాయకులతో కలిసి 3వ డివిజన్‌లోని మూడో మైలు, సాదావారిపాళెంలో గురువారం ఆయన ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని ప్రజలకి వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో...ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో అప్పటి కార్పొరేటర్ శైలజ ఈ డివిజన్‌లో రోడ్లు అధ్వానంగా ఉండేవని...బాగు చేయాలని కోరారని...అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి రోడ్లు వేయడం జరిగిందని గుర్తు చేశారు. సుమారు రూ. 710 కోట్లతో నెల్లూరు సిటీలో 650 కిలోమీటర్ల రోడ్డును హై క్వాలిటీతో వేశామన్నారు. దుమ్ము లేకుండా ఉండాలన్న ఉద్దేశంతోనే అవసరమైన ప్రతి చోట రోడ్లు వేయడం జరిగింద న్నారు.అందుకే ఈ డివిజన్‌లోని ప్రజలందరూ బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే ప్రయాణం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఎన్నికల నేపథ్యంలో టికెట్ల కేటాయింపును సవాల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీలో గత కొద్ది రోజుల క్రితం ఏర్పడిన రాజకీయ సంక్షోభంలో భాగంగా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులైన కొండా.అనిల్ కుమార్ నెల్లూరు జిల్లా పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు కొనసాగుతున్న ప్రచారానికి ఎట్టకేలకు స్పందించారు.ఈ సంధర్భంగా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు కొండా.అనిల్ కుమార్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.తాను ఎలాంటి పరిస్థితుల్లోనైనా కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని కుండబద్దలు కొట్టారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించడమే కాకుండా 2019 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన పదకొండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సన్నిహితంతో పాటు తనకు సొంత కేడర్., బంధువర్గం

మాట్లాడుతున్న ఇండియా బ్లాక్ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి కె.రాజు

ఉందని తెలిపారు.అంతే కాకుండా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు.దేవకుమార్ రెడ్డి వ్యక్తిగత ప్రధాన అనుచరుడిగా ఆయన గౌరవమర్యాదల కోసం శక్తివంచన లేకుండా చురుగ్గా పనిచేసి చివరకు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీకే ఆయువుపట్టుగా నిలిచానని గుర్తు చేశారు.ఏటువంటి వ్యక్తిగత విమర్శలు కాకుండా విధాన పరమైన లోపాలపై ప్రతిపక్ష పార్టీలకు ధీటుగా అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టడంలో అలాగే ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నానని తెలియజేశారు. ఈక్రమంలో నెల్లూరు జిల్లా పార్లమెంటు అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయుచున్న కాంగ్రెస్ పార్టీ బలపరచిన నెల్లూరు జిల్లా మాజీ కలెక్టర్ కొప్పోలు.రాజు తన ఎన్నికలకు సహకరించాలని రెబల్ అభ్యర్థిగా పోటీ విరమించుకోవాలని అందుకు ప్రత్యామ్నయంగా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తనకు ఒక ప్రత్యేక గుర్తింపును హోదాను అందిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

పీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల రెడ్డి కూడా తనను ఫోన్లో సంప్రదించి వారి మాటకు గౌరవించి రెబల్ అభ్యర్థిగా పోటీ ఖచ్చితంగా విరమించుకోవాలని, ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ కోసం తాను చేసిన సేవలను పార్టీ గుర్తించిందని ఇకపై అన్నీ వారే స్వయంగా పర్యవేక్షించి పార్టీలో కీలకమైన స్థానాన్ని కల్పిస్తామని భరోసా ఇచ్చినట్లు స్పష్టం చేశారు. అందుకని నెల్లూరు జిల్లా పార్లమెంటు ఎన్నికల్లో రెబల్ అభ్యర్థిగా పోటీ చేసే ప్రయత్నం విరమించు కున్నానని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అద్దంకి.దయాకర్, మాదిగ దండోరా నాయకులు సతీష్, తదితరులు పాల్గొన్నారు.

యువతకు నిరుద్యోగ భృతి..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: వైసీపీ పాలనలో రాష్ట్రం చిన్నభిన్నమైందని, ఉద్యోగాలు రాక యువత రోడ్డున పడ్డారని వారికి ధైర్యాన్ని నింపి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నారా చంద్రబాబు నాయుడు నడుం బిగించారని ఉద్యోగం వచ్చేంత వరకు నిరుద్యోగ భృతి అందిస్తూ వారికి భరోసా ఇచ్చారని మాజీ మంత్రి టిడిపి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పేర్కొన్నారు.16 డివిజన్ రాంజీ నగర్, 7వ డివిజన్, ముస్లిం వీధి మైపాడు గేట్ పలు ప్రాంతాలలో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేస్తూ, ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, సైకిల్ గుర్తుకు ఓటు వేసి వి,పి, ఆర్, నారాయణలను గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతాలలో పర్యటిస్తున్నప్పుడు స్థానిక ప్రజలు తమను వారి ఇంటి కుటుంబ సభ్యుల వలె ఆదరిస్తున్నారని, ఈ ప్రాంతంలో రోడ్లు , డ్రెయిన్లు, నారాయణ చేశారని వీటివల్ల తమ ఆస్తులు విలువ కూడా పెరిగిందని తెలుపుతున్నారన్నారు. యువతకు చంద్రబాబు నాయుడు అండగా నిలిచారని, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మరిన్ని పరిశ్రమలు నెలకొల్పుతారన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, యువతకు ఉద్యోగం వచ్చేంతవరకు 3 వేల రూపాయలు నిరుద్యోగ భతి అందిస్తామన్నారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-వెంకటాచలం:నెల్లూరు వేదాయపాలెంలోని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయంలో గురువారం కుంచి శ్రీనివాసులు యాదవ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో మండలంలోని నిడిగుంటపాలెం వైసీపీ ఎంపీటీసీ సభ్యురాలు మేకల ప్రవళిక, పంచాయతీ వార్డు సభ్యులు నన్నం పెంచలయ్య, మేకల పద్మమ్మ,ఈగ వెంకటరమణమ్మలతో సహా వైసిపి నాయకులు, కార్యకర్తలు మరో 30 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. వారందరికీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో భూ కుంభకోణాలు, గ్రావెల్,మైనింగ్ దోపిడీ, అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు అక్రమాలకు సర్వేపల్లి మారిందని సర్వేపల్లి నియోజక వర్గానికి పూర్వ వైభవం రావాలంటే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డితోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్, కుంచి శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థీ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు:విద్యార్థులు కేవలం సాంకేతిక విద్యపై మాత్రమే కాకుండా క్రీడల పట్ల కూడా దృష్టి సారిస్తే మానసిక, శారీరక ఉల్లాసం, శారీరక దారుఢ్యం, ఏకాగ్రత మరింత పెంపొందుతాయని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం క్రీడా వార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె.సందీపుమార్ మాట్లాడుతూ ఇప్పటికే తమ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి నుంచి యూనివర్సిటీ. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో కూడా పాల్గొని అనేక చాంపియన్ అవార్డులు కూడా పొందారన్నారు. తమ కళాశాల సాంకేతిక విద్యతో పాటు క్రీడల్లో కూడా సమాన ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి. అశోక్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి క్రీడా ఉత్సవాల వలన క్రీడాకారుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల అడ్మిన్ డీన్ డాక్టర్ టీఎస్వీఎల్ఎన్ కుమార్, సహాయ పీడీ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

ప్రజాభిమానంతోనే వలసలు..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: ప్రజాసేవే పరమార్థంగా.. పనిచేస్తూ.. ప్రజల హృదయాలను గెలుచుకున్నా నని ప్రజాభిమానం తోనే టిడిపిలోకి వలసలు వస్తున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్, సయ్యద్ నాగూర్ వారి మిత్ర బృందం, కొత్త వెల్లంటికి చెందిన వారు చేరారు.

పట్టా మిస్సింగ్

దారా శివయ్య తండ్రి **దారా చిన్నయ్య** సర్వే **నెం.1026** పాతమిట్టపాళెం 13వ డివిజన్ నెల్లూరు నగరం. నా ఒరిజనల్ అసైన్డ్‌మెంట్ పట్టా నెం : **4469/77** గల ఒరిజినల్ పట్టా 1979వ సంవత్సరంలో వచ్చిన తుఫాన్‌కు ఇల్లు కూలిపోయినది. అప్పటి నుండి నా ఒరిజినల్ పట్టా కనిపించడం లేదు.

ఇట్లు

దారా శివయ్య

సెల్ నెం : **9182013546**

సమిష్టిగా కృషిచేస్తాం

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-వెంకటాచలం

కూటమి తరుపున సర్వేపల్లి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, తిరుపతి ఎంపి అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ విజయానికి అందరం సమిష్టిగా కలిసి కృషి చేస్తామని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు అన్నారు. జనసేన పార్టీ జాతీయ మీడియా అధ్యక్షులు వేములపాటి అజయ్ సహకారంతో రాష్ట్ర జనసేన పార్టీ జయింట్ సెక్రటరీ చిత్తలూరు సుందరామిరెడ్డి గురువారం సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడుతో ఐదు మండలాల జనసేన పార్టీ మండల అధ్యక్షులు అందరూ కలిసి కట్టుగా కూటమి ఉమ్మడి అభ్యర్థుల గెలుపునకు కషి చేయాలని నిర్ణయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి జనసేన పార్టీ పై కొందరు కావాలని పనిగట్టుకుని బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అవాస్తవాలను ఎవరూ నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ తోటపల్లిగూడూరు, ముత్తుకూరు, వెంకటాచలం, మనుబోలు, పొదలకూరు మండలాల అధ్యక్షులు సందీప్, గణపతి, వెంకటేష్, ప్రసాద్, అనిల్, ముఖ్య నాయకులు చెంచయ్య, రామిరెడ్డి, శ్రీహరి, గణేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శుక్రవారం 26 ఏప్రిల్ 2024

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రజల కోసం, ప్రజాసంక్షేమం కోసం సేవ చేయాలనే దృక్పథంతో ఉన్న ఆత్మకూరు కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి అని ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు పేర్కొన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆత్మకూరు పట్టణంలోని పుట్టి పెరిగిన వ్యక్తి ఈ ప్రాంత ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న శ్రీధర్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా తాను కొప్పుల రాజు పోటీ చేస్తున్నానన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి సేవచేసే భాగ్యం కల్పించాలని ప్రజలందరిని ఆశీర్వదించాలన్నారు. గత పది సంవత్సరాలుగా ఈ ప్రాంతం అభివృద్ధికి పూర్తిగా దూరమైందన్నారు. అనేక అభివృద్ధి అవకాశాలు ఉన్నప్పటికీ సోమశిల ప్రాజెక్టు ఉన్నప్పటికీ, ప్రభుత్వాలు దృష్టి పెట్టలేదన్నారు. సోమశిల ప్రాజెక్టు, హైలెవెల్ కెనాల్, పూర్తి చేస్తే ఈ ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఎంఎస్ఎంఈ పార్కు యువతకు ఉద్యోగాలు వస్తాయని ఈ ప్రాంత ప్రజలు ఆశించారని, దురదృష్టం అది జరగలేదు వెళ్ళడం చాలా బాధాకరంగా ఉంద న్నారు. అనంతరం ఎంఎల్ఎ అభ్యర్థి చేవూరు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ తాను విద్యార్థి దశ నుండి దళితుల కోసం కష్టపడ్డానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఆత్మకూరు అభివృద్ధికి కొన్ని వేలకోట్ల రూపాయలు ఇచ్చిందని, కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు గ్రామపంచాయతీగా ఉండగా, 2006లో చివరిసారిగా పోటీ చేసే ఓడిపోయానన్నారు. పంచాయతీ నుండి మున్సిపాలిటీ అప్ గ్రేడ్ చేసింది కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. జిల్లా వైద్యశాల, పెన్నాబ్రిడ్జి, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసింది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అని తెలిపారు. స్థానిక ఎంఎల్ఎ విక్రమ్ రెడ్డి ఈ నియోజకవర్గానికి ఏమి చేసిందేమీ లేదన్నారు. మేకపాటి గౌతమ్‌రెడ్డి మన మధ్యలో అయినా మాట్లాడక తప్పదని, ఆయన ఎంఎల్ఎగా 2014లో ఎన్నికయ్యారని, ఎంఎల్ఎగా, మంత్రిగా చేసిందేమీ లేదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఎం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరికలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన బోగోలు పంచాయతీకి చెందిన పలువురు బోగిరి ప్రభాకర్ ఆధ్వర్యంలో గురువారం పసుపులేటి గూటిని వీడి పి.వేంకిని, కె.ప్రభావతి, వై.వేంకిని, ఎస్.శాంతి ప్రియ, పి. శివకుమార్, తదితరులు టిడిపిలో చేరారు. వీరికి బోగోలు మండల ఎన్నికల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీనిచ్చారు. కార్యక్రమంలో ఎల్.సుధీర్, మాధవరావు, బోగిరి ప్రభాకర్, సంజయ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇండిపెండెంట్ అభ్యర్థి విస్తృత పర్యటన

ప్రజాశక్తి-ఉదయగిరి

వింజమూరులో తమ మేనిఫెస్టోతో ఇండిపెండెంట్ అభ్యర్థి చెరుకూరి వేణుగోపాల్ నాని ఇంటింటా విస్తృత పర్యటన చేపట్టారు. గురువారం స్థానిక బిసి కాలనీలో స్థానిక మహిళలతో ఇంటింటా తిరుగుతూ తమకు అవకాశం ఇస్తే ఇంతవరకు ఉదయగిరికి ఏ నాయకులు చేయని అభివృద్ధిని చేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దు తానని తెలియజేశారు. ముఖ్యంగా ప్రధానంగా తాగు, సాగు నీరు పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్ పూర్తికి కృషి చేసి ప్రతి ఎకరానికి సాగు నీరందిస్తామన్నారు. సోమశిల ప్రాజెక్ట్ నీటి ద్వారా ప్రతి చెరువు నింపుతూ గండిపాలెం ప్రాజెక్ట్ కాలువలు మరమత్తులు పూర్తి చేసి ప్రతి ఒక్క ఎకరాకు నీరు అందిస్తామన్నారు. ఈ మూడు ప్రాజెక్ట్ ద్వారా ఉదయగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని, పొగాకు, వరి, శెనగ రైతులకు గిట్టుబాటు ధరలు ఉదయగిరి కొండను అభివృద్ధి చేసి పర్యాటక రంగంలో అగ్రగామిగా చేస్తూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని తగు శిక్షణ ఇప్పిస్తామని ప్రతి గడపలో వివరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో మధు, సుబ్బమ్మ, రియాజ్, హరి, నాగ, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పసుపులేటి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేట సెంటర్ నుండి గురువారం ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న పసుపులేటి సుధాకర్ ఇంటింటి ప్రచారాన్ని పసుపులేటి వెంకటేశ్వర్లు చిన్నబజార్ దుకాణాల వద్ద మేనిఫెస్టో కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా పసుపులేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న పసుపులేటి సుధాకర్‌కు ఒక అవకాశం ఇస్తే కావలి నియోజక వర్గాన్ని సొంత ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేసి చూపిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌కె రఫీ, మిరియం, రైల్వే విశ్రాంతి ఉద్యోగులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణహాని ఉందని ఫిర్యాదు..

ప్రజాశక్తి వరికుంటపాడు

మండలం లోని నార్త్ కొండాయ పాలెంలో వైఎస్ఆర్ పార్టీకి చెందిన నాయకుల నుంచి తనకు ప్రాణహాని ఉందని టిడిపి కార్యకర్త కాలే రామాంజి గురువారం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. బుధవారం రాత్రి స్థానికంగా ఉండే గ్రామదేవతల ఆలయానికి వెళ్లి వస్తుండగా వైఎస్ఆర్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు అటకాయించి బెదిరింపులకు గురి చేశారన్నారు. తమను కాదని గ్రామానికి తెలుగుదేశం పార్టీ నాయకుడిని ప్రచారానికి తీసుకొస్తావా.. జెండాలు కడతావా.. నీ అంతు చూస్తానంటూ బెదిరించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

- కుప్పలు కుప్పలుగా పేరుకుపోతున్న చెత్త
- నిరుపయోగంగ సంపద తయారీ కేంద్రాలు

నిరుపయోగంగా ఉన్న చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రం చెంచుగానిపాలెం

రోడ్డుపై పారుతున్న మురుగునీరు రాజు వారి చింతలపాలెం

రోడ్డు పక్కన పారవేసిన చెత్త తుమ్మలపెంట

ప్రజాశక్తి-కావలి రూరల్

కావలి రూరల్ మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా చెత్తకుప్పలు దర్శనమిస్తూ స్వాగతం పలుకుతున్నాయి. పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రకటనలు గుప్పించడం తప్ప అమలు ఎక్కడ కనిపించడం లేదు పారిశుధ్య చర్యలు పూర్తి స్థాయిలో లేక స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు నినాదాలకే పరిమితమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. శానిటైజేషన్ లోపంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న అధికారులకు మాత్రం పట్టడం లేదు. గ్రామాల్లో పారిశుధ్య చర్యలు రక్షిత మంచినీటి సరఫరా లేకపోవడంతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో, కాలువల్లో, రహదారుల పక్కన, ఖాళీ స్థలాల్లో, ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయింది. పంచాయతీలో పారిశుధ్య సిబ్బంది కొరత పంచాయతీ అధికారులు, పాలకులు, శ్రద్ధ చూపకపోవడం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వినియోగించక పోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. పారిశుధ్య సిబ్బంది వీధుల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించకుండా గ్రామ శివారుల్లో రహదారుల పక్కన పడేస్తున్నారు కొన్నిచోట్ల చెత్తకు నిప్పంటించి చేతులు దులుపుకుంటు న్నారు. దాంతో ప్లాస్టిక్ వ్యర్థాలు కాలిపోయి తీవ్ర దుర్వాసన వస్తుందని స్థానికులు చెబుతున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ సైతం పలు గ్రామాల్లో సరిగా లేదు చాలాచోట్ల ఇళ్లల్లో వాడకపు నీరు రోడ్లపై, జనావాసాల మధ్య నుండే ప్రవహిస్తుంది గుంతలు లోతట్టు ప్రాంతాల్లో మురుకు నిలువ ఉండి దోమలకు ఆవాసంగా మారాయి. ఇప్పటికైనా ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇఒపిఆర్‌డి ఎస్.మహేశ్వరీని వివరణ కోరగా గ్రామాల్లో పారిశుధ్యం శానిటైజేషన్ పనులు బాగానే జరుగుతున్నాయని తెలిపారు. మళ్లీ పంచాయతీ కార్యదర్శులతో మీటింగ్ ఏర్పాటు చేసి గ్రామాల్లో పారిశుధ్యం శానిటైజేషన్ మెరుగుపడేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, ఓటర్లందరూ రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు పిలుపునిచ్చారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ ఉపాధి రావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలన్నారు. ఆత్మకూరును అక్రమ అగ్రగామిగా ఉండేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. పట్టణంలోని టెంకాయ తోపు, తూర్పు వీధి, పెద్ద మసీదు, టేక్కే, వందూరు గుంట మీదుగా బివిఎస్ఆర్ సెంటర్ వరకు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయులు రెడ్డి, తాళ్లూరు గిరినాయుడు, చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శైలజ రెడ్డి, తుమ్మల చంద్రారెడ్డి, చల్లా రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని సున్నంవారి చింతల గ్రామంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మాజీ జెడ్‌పి చైర్మన్ పి.చెంచలబాబు యాదవ్ గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటేనే సంక్షేమం అభివృద్ధి మన పిల్లలకు ఉద్యోగాలు లభిస్తాయని, గత ఐదు సంవత్సరాలుగా కరెంటు బిల్లులు ఆర్‌టిసి ఛార్జీలు డీజిల్, పెట్రోల్ ధరలు నిత్యావసర సరుకులు విపరీతంగా పెంచారని, కావున ప్రజలు టిడిపికి పట్టం కట్టాలన్నారు. ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, ఎంఎల్ఎ అభ్యర్థిగా కాకర్ల సురేష్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ బయన్నయాదవ్, చెన్నారెడ్డి కుమ్మిత ఓబుల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి సిహెచ్ రమణయ్య, సర్పంచ్ బాలయ్య, బిజెపి మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఆవుల మధు, మాభాష, ఖాన్ సా, కాంతారావు, మండల మహిళా అధ్యక్షురాలు అంకమ్మ, జల్సా యాదవ్, హరీష్ యాదవ్, బాల అంకయ్య, బాలకృష్ణ, వినోద్ యాదవ్, కొండలరావు, ఈశ్వర్ యాదవ్ పేర్కొన్నారు.

ఎంఆర్‌పిఎస్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-కొండాపురం : ఎన్‌డిఎ కూటమికి మద్దతుగా ఎంఆర్‌పిఎస్ ఉదయగిరి నియోజకవర్గం ఇన్‌ఛార్జి అంబేద్కర్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని పార్లపల్లి, గానుగపెంట, ఆదిమూర్తి పురం, లింగన్నపాలెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్‌సి వర్గీకరణకు ఎన్‌డిఎ కూటమి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎస్‌సి వర్గీకరణ చేస్తానని హామీనిచ్చారన్నారు. దానికి మద్దతుగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో మాదిగలు ఎన్‌డిఎ కూటమికి మద్దతు ఇవ్వాలని అభ్యర్థులుగా ఉన్న నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఉదయగిరి నియోజకవర్గం ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు గోసాల సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి పంచాయతీలోని టుబాకో బోర్డ్ వెనకాల ఎస్‌టి కాలనీలో జనసేన నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కర పత్రాలను అందజేశారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాల న్నారు. ప్రజా సేవకులైన నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌లను గెలిపించాలని కోరారు. గత రెండు సంవత్సరాలు కాలంగా కాకర్ల ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు ప్రజల ముంగిటికి తెచ్చి ఎంతో మందిని ఆదుకున్న ప్రజానేత కాకర్ల సురేష్ గెలిపిం చాలని కోరారు. ఇంటింటి ప్రచారానికి విశేష స్పందన లభించిందని, ఎక్కడికి వెళ్ళినా తెలుగుదేశాన్ని గెలిపించి, నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవడంతో పాటు కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలిపిస్తామని ఘంటాపథంగా తెలియజేస్తుమ న్నారు. నియోజకవర్గ నాయకులు కోసూరి సురేష్, నిశంకర శివకుమార్, బండారు గోవిందులు, ఈర్నాల కృష్ణ వంశీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గౌరవం లేకే వైసిపి నుంచి వచ్చేశా..

- ఎస్‌సి, ఎస్‌టి, బిసి కమిటీ అధ్యక్షులు కాకి శ్రీనివాసులు

ప్రజాశక్తి-ఉదయగిరి

కనీస గౌరవం ఇవ్వని వైసిపిలో ఉండలేకే తెలుగుదేశం పార్టీలో చేరవలసి వచ్చిందని ఎస్‌సి ఎస్‌టి బిసి కమిటీ అధ్యక్షులు కాకి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎబిఎం కాంపౌండ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిన్న మొన్నటి వరకు వైసిపిలో ఉండి ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో చేరడం ఏమిటనే ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన నైతికత తనకు ఉందని, మర్యాద లేని వైసిపి పార్టీలో ఉండలేక టిడిపికి చేరామని, జిల్లాలో ఎస్‌సి కేటగిరీలో మాదిగ జనాభా ఎక్కువ అని కానీ జనాభా ప్రాతిపదికన ఆలోచించి కూడా ఒక్క నామినేటెడ్ పదవి వైసిపి ప్రభుత్వం ఇవ్వలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము నామినేటెడ్ పదవి కోసం అప్లికేషన్ పెట్టుకుంటే ఎలాంటి మొహమాటం లేకుండా విజయసాయిరెడ్డి అప్లికేషన్ పక్కన పెట్టేయమని చెప్పడం బాధాకరమన్నారు. ఇప్పటివరకు ఎస్‌సి కమ్యూనిటీ కోసం ఏదైనా చేసిందంటే అది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ప్రత్యేకంగా ఎస్‌సి కమ్యూనిటీలో మాదిగలకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో టిడిపిలో చేరామన్నారు. కేవలం కులం శ్రేయస్సు కోసమే వైసిపికి దూరమైనట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం పోటీ చేస్తున్న టిడిపి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తమను దగ్గరికి తీసుకొని తమకు స్పష్టమైన హామీనిచ్చారని తెలిపారు. అదేవిధంగా శాసనసభ అభ్యర్థి కాకర్ల సురేష్ కూడా తమకు అధికారంలో భాగస్వామ్యం కల్పిస్తామని హామీనిచ్చారన్నారు. గతం నుంచి కూడా ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఎఎంసి చైర్మన్ పదవి ఒసిలకు మాత్రమే ఇస్తున్నారని జిల్లాలో అధిక జనాభా కలిగిన మాదిగలకు ఒకచోట కూడా ఎఎంసి చైర్మన్ పదవి ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఎస్‌సి కమ్యూనిటీలో వర్గీకరణ పోరాటం జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందేనని, టిడిపి వర్గీకరణకు మద్దతుగా ఉందని, తెలుగుదేశానికి మిత్రపక్షంగా ఇప్పుడు బిజెపి ఉందని కేవలం కమ్యూనిటీ శ్రేయస్సు కోసం మాత్రమే టిడిపికి అనుకూలంగా ఈ ఎన్నికల్లో పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో మేకపాటికి ఎలాంటి చెడు చేయడం లేదని, ఎప్పుడూ మేకపాటి తమకు ఏనాడూ చెడు చేయలేదని విజయసాయి రెడ్డికి మాత్రం కచ్చితంగా వ్యతిరేకంగా పనిచేస్తామని ఎస్‌సి కమ్యూనిటీలో అన్ని వర్గాల వాళ్లం కలిసి టిడిపి అధికారంలోకి రావడం కోసం కృషి చేస్తామన్నారు. ఎస్‌సి వర్గీకరణ చేస్తామని హైదరాబాద్‌కు వచ్చినప్పుడు ప్రధాని నరేంద్ర మోడీ కూడా సానుకూలంగానే స్పందించారని అందుకే టిడిపికి మద్దతు ఇస్తున్నామన్నారు. టిడిపి జిల్లా క్రైస్తవ విభాగం పార్లమెంట్ అధ్యక్షులు ఓబులాపురం ప్రసన్న, ఎస్‌సిసెల్ కన్వీనర్ కాకి ప్రసాద్, నేలటూరు జాషువా, జమ్మలమడుగు ఇజ్రాయిల్, మండల ఎస్‌సిసెల్ కన్వీనర్ తాతపూడి లాభాను, కృపానందం, నందిపాడు మాజీ ఎంపిటిసి ఆరోను, తాతపూడి డేవిడ్, చేవూరి రవి, నందిపాటి లాభాను నవీన్, కాకి నవీన్, తదితరులున్నారు.

మతతత్వ, మద్దతు పార్టీలను ఓడించాలి

ప్రజాశక్తి-కావలి

దేశంలో మతతత్వ పార్టీ బిజెపి దాని కూటమి పార్టీలను ఓడించాలని, అందుకు ఓటమికి ప్రతి ఓటరూ కృషి చేయాలని మహిళా సామాజిక వేత్త, విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు చాకలకొండ శారద ప్రకటనలో ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గతంలో మతతత్వ రాజకీయాలు చేసి, ప్రజలను నానా ఇబ్బందులు పెట్టి, మళ్లీ అదే పార్టీ వస్తే దేశ ప్రజాస్వామ్యం మసైపోతుందన్నారు. భారత రాజ్యాంగం చిరిగిపోయి, మతతత్వ ధర్మశాస్త్రాల ప్రకారం దేశపాలన జరుగుతుందన్నారు. మైనారిటీల హక్కులు హరించ బడుతాయన్నారు. రిజర్వేషన్లు రద్దవుతాయని, మత స్వాతంత్ర్యపు హక్కు ధ్వంసమై, దేశం మతరాజ్యంగా మారుతుందన్నారు. మహిళల మానప్రాణాలకు ఇప్పటికన్నా మరింత హాని కలుగుతుందన్నారు. అల్పసంఖ్యాక మతస్తులు "వలస వచ్చిన వారీగా' భావించబడి, వారి పౌరసత్వం రద్దయ్యే ప్రమాదం పొంచి ఉందన్నారు. రైతులకు, కార్మికులకు, మానవహక్కుల సంఘాలకు వ్యతిరేక విధానాలు రూపొందుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మతతత్వ పార్టీని మొదలంటా నరికేసేలా విజ్ఞతతో ఓటర్లు తమపదునైన " ఓటు హక్కు " ఆయుధాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో ఓటేసి మతతత్వ పార్టీని ఓడించడం "మరో స్వాతంత్ర్య పోరాటంతో" సమానమని ప్రతి ఓటరూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. పదిమందికి చెప్పి, మత ప్రమేయం లేని మన దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పదిలంగా కాపాడుకోవాలన్నారు. ఈ తరం ఓటర్లంతా కొత్తగా ఓటు వేసే వారికి, మహిళలకు, నిరక్ష్యరాస్యులకు, గ్రామీణ - పట్టణ పేదలకు అవగాహన కల్పించాలన్నారు. మతతత్వ పార్టీని, దానికి మద్దతిచ్చే కూటమిలోని పార్టీలను ఓడించాలని శారద తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పేదల జీవితాల్లో వెలుగులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ప్రచారంలో మేకపాటి విక్రమ్‌రెడ్డి

వైఎస్ఆర్‌సిపితోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకుని సంక్షేమాన్ని ప్రతిఒక్కరీ జీవితంలో కొనసాగించుకుందామని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం చేజర్ల మండలం పెరుమాళ్లపాడు, పెళ్లేరు, తూర్పుపల్లి, రెడ్డివారికండ్రిక, పుల్లనీళ్లపల్లి, తూర్పుకంభంపాడు, కాకివాయి, కండాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభిమానులు, ప్రజల ఆత్మీయ ఆదరాభిమానాల మధ్య ముమ్మరంగా ప్రచారం సాగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి ప్రజలకు జగన్ ప్రభుత్వం చేసిన మేలును, అభివృద్ధిని కూలం కషంగా వివరించారు. మరింత అభివృద్ధి కోసం వైసిపిని ఆదరించాలని అభ్యర్థించారు. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చి ఎన్నికల మేనిఫెస్టోకు నిజమైన అర్థం చెప్పారన్నారు. జగనన్నను గెలిపించుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ధర్మయుద్ధం చేస్తున్న సిఎం జగన్‌కు అండగా నిలవాలని, అధర్మ కూటమికి బుద్ధి చెప్పాలన్నారు. వైసిపి పాలనకు గత టిడిపి పాలనకు బేరిజు వేసుకోవాలని, ఈ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : కోవూరు ప్రజలు వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని మెజారిటీతో గెలిపించి మంత్రినీ చేసుకోవాలని వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కొత్తూరు, ఇందుకూరుపేట గ్రామలలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి ప్రసన్నకుమార్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో విజయసాయి రెడ్డి పాల్గొన్నారు. కొత్తూరు, ఇందుకూరుపేట ప్రజలు మేళతాళాలతో విజయసాయి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో పదవులు అనుభవించి తమ పార్టీకి వెన్నుపోటు పొడిచి మళ్లీ వెన్నుపోటుదారులతో జతకట్టిన ఘనత వేమిరెడ్డి కుటుంబానికి చెందుతుందన్నారు. కోవూరు అంటే నల్లపరెడ్డి కుటుంబానికి కంచుకోటగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంతోమంది జీవితాలు నాశనం చేశారని, వారి కుటుంబ సభ్యుల ఉసురు ఆయనకు తగులుతుందన్నారు. కార్యక్రమంలో వైసిపి యువజన విభాగ అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్ కుమార్ రెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి, ఎపి పశుగణాభివద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ యాదవ్, గుణపాటి సురేష్ రెడ్డి, భీమవరపు వెంకటకృష్ణారెడ్డి, బళ్లి కళ్యాణ్ చక్రవర్తి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే 'ఆత్మకూరు' అభివృద్ధి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందంటే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అని, ఒక వ్యక్తితో కాదని, అప్పటి ప్రభుత్వం కాంగ్రెస్ బడ్జెట్ ఇవ్వడంతోనే ఆనాడు ఆత్మకూరు అభివృద్ధి చేయగలిగారని ఆత్మకూరు కాంగ్రెస్ ఎంపి, ఎంఎల్ఎ అభ్యర్థులు కొప్పుల రాజు, చేవూరు శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. గురువారం ఎంఎల్ఎ అభ్యర్థిగా చేవూరు శ్రీధర్‌రెడ్డి నామినేషన్ వేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. అనంతరం మున్సిపల్ బస్టాండ్ వద్ద నుండి ఎన్నికల రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ శెట్టిబారు శెట్టిగారి బజారు, మీదుగా సత్రం సెంటర్, మీదుగా బాలికల స్కూలు మీదుగా హిల్ రోడ్ మీదగా బిఎస్ఆర్ సెంటర్ అత్యధిక జనాభాతో నామినేషన్ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా చేవూరు శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎంపి అభ్యర్థి కొప్పుల రాజు గతంలో నెల్లూరు జిల్లాలో కలెక్టర్‌గా మంచి పేరు సంపాదించారని, అక్షరాస్యత కార్యక్రమం ఏర్పాటు చేసి అనేకమందికి విద్య నేర్పించిన ఘనత ఆయనదేనని అన్నారు. సారాయి ఉద్యమంలో సారాయి నిషేధం ఆయన పాత్ర చాలా గొప్పదన్నారు. ఇలాంటి వ్యక్తిని గెలిపిస్తే ఆత్మకూరుకు అనేక పరిశ్రమలు తెచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఇద్దరు రెడ్ల మధ్య ఒక దళిత బిడ్డ మీ ముందుకు వస్తున్నారని, ప్రజలందరూ ఆశీర్వదించి ఆయనను ఎంపిగా గెలిపించాలని కోరారు. ఆత్మకూరు కాంగ్రెస్ ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని కోరుతున్నామన్నారు. ఓడినా గెలిచినా ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తానని, విద్యార్థి దశ నుండి ప్రజలకు సేవ చేస్తున్నానని వివరించారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌ఓ కె.మధులతకు నామినేషన్ పత్రాన్ని అందజేశారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు శ్రీధర్‌రెడ్డి

నామినేషన్లు...

నామినేషన్ అందజేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి లేళ్లపల్లి సురేష్ బాబు

కావలిలో 8 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-కావలి

నామినేషన్ల ఆఖరు రోజైన గురువారం కావలి నియోజకవర్గంలో 8 నామినేషన్లు దాఖలు అయ్యాయని కావలి రిటర్నింగ్ అధికారి, ఆర్.డి.ఒ. వి.కె. శీనానాయక్ తెలిపారు. సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థిగా అన్నం లత, యంగ్ సీనియర్ రిచ్ కామన్ కింగ్స్ పార్టీ అభ్యర్థిగా ఉప్పాల రవి కిరణ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా లేళ్లపల్లి సురేష్ బాబు తమ నామినేషన్లు దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా బచ్చల సంధ్యా రాణి, దేవరపల్లి కృష్ణారెడ్డి, విడవలపాటి శ్రీనివాసులు నామినేషన్లు వేశారు. టిడిపి అభ్యర్థి దగ్గుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తన 4వ సెట్ నామినేషన్‌ను, వైసిపి అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి తన 3వ సెట్ నామినేషన్‌లను తమ ప్రతినిధుల ద్వారా ఆర్.డి.ఒ. శీనానాయక్‌కు సమర్పించారు.

22 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి-ఉదయగిరి

నామినేషన్లు చివరి రోజు గురువారం 22 మంది అభ్యర్థులు 41 నామినేషన్‌లను దాఖలు చేశారు. ఉదయగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ కి ఏడు మంది అభ్యర్థులు 20 నామినేషన్ దాఖలు చేశారు. బిఎస్‌పి అభ్యర్థి పుష్పాంజలి, చేజర్ల సుబ్బారెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి నరసింహారెడ్డి దొంతి రెడ్డి ఇండిపెండెంట్, లెక్కల కొండయ్య ఇండిపెండెంట్, సురేష్ కాకర్ల జాతీయ జనసేన పార్టీ, కాకర్ల సునీల్ కుమార్ తెలుగుదేశం, తుమ్మల కిరణ్ బాబు ఇండిపెండెంట్, మేకపాటి అభినవ్ రెడ్డి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ, రాజగోపాల్ రెడ్డి మేకపాటి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ, కాకర్ల సురేష్ బాబు తెలుగుదేశం పార్టీ, ఆర్ సాంబయ్య ఇండిపెండెంట్, దుద్దుకూరు రమేష్ నాయుడు ఇండిపెండెంట్, రమేష్ దుద్దుకూరు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చివరి రోజు నామినేషన్ దాఖలు చేశారు.

వైసిపిపై విమర్శలు మానుకోవాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

వార్డు మెంబరుగా కూడా గెలవనీ కొందరు టిడిపి నాయకులు వైసిపి ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని జగదేవిపేట వైసిపి నాయకులు అన్నారు. గురువారం మండలంలోని జగదేవిపేట గ్రామంలో వైసిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి జరుగుతుంటే చూసి ఓర్వలేని కొందరు టిడిపి నాయకులు అభివృద్ధి జరగలేదని, టిడిపి సభలో మాట్లాడడం సరికాదన్నారు. జగదేవిపేట గ్రామం గడిచిన ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ఎన్నో విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. అత్యాధునిక హాస్పిటల్ సౌకర్యంతో పాటు, ప్రజలకు అందుబాటులో సచివాలయం, బ్యాంకు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలకు ఎప్పుడు కష్టం వచ్చినా బట్టేపాటి నరేంద్ర రెడ్డి వెన్నంటే ఉన్నారు తప్ప, మాటలుచెప్పే టీడీపీ నాయుకులు ఎప్పుడు సాయం చేసిన దాఖలాలు లేవన్నారు. ఎంపిటిసి ఎన్నికల మొదలు పంచాయతీ ఎన్నికల వరకు జగదేవిపేటలో టిడిపి నాయకులకు పరాజయమేనని తెలిపారు. కనీసం వార్డు మెంబరుగా కుడా గెలవనీ వ్యక్తి జగదేవిపేటలో అభివృద్ధి జరగలేదని మాట్లాడండి హాస్యాస్పదమన్నారు. బట్టేపాటి నరేందర్ రెడ్డి నాయకత్వంలో జగదేవిపేట ప్రజలు వైసిపికి అత్యధిక మెజార్టీ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకటకృష్ణారెడ్డి, తాటి వెంకటరామయ్య, సుబ్రహ్మణ్యం, సోమయ్య, రాధయ్య, మన్యం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మేకపాటి పరామర్శ..

ప్రజాశక్తి వరికుంటపాడు

మండలంలోని జంగంరెడ్డి పల్లిలో ఇటీవల కరెంట్ షాక్కు గురైన అజిత్ను గురువారం ఉదయగిరి నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పరామర్శించారు. అదేవిధంగా జడదేవి ఎస్టి కాలనీలో అనారోగ్యతో బాగాలేక మృతి చెందిన రవి మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వరికుంటపాడు ఎస్సి కాలనీలో వైసిపి నాయకులు రఘు కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వాహనాన్ని ఢీ కొన్న ట్యాంకర్

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై పొంగూరు కండ్రిక సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల మేరకు.. నెల్లూరు నుండి శనగకాయలు లోడుతో బద్వేల్ వెళు న్న మినీ వాహనం మార్గం మధ్యలో రోడ్డు పక్కన విశ్రాంతి కోసం ఆపుకోగా, బద్వేల్ వెళ్తున్న ట్యాంకర్ ఢీకొనడంతో మినీ వాహనం పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన సమయంలో వాహనంలో డ్రైవర్ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ప్రమాద స్థలాన్ని ఆత్మకూరు ఆర్టిఒ రాములు పరిశీలించారు. ఆయనవెంట ఎఎస్ఐ భాస్కర్ ఉన్నారు.

ఎన్నికలపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు

త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా మండల ప్రజలు సహకరించాలని ఎస్ఐ విశ్వనాధ్రెడ్డి కోరారు. గురువారం నందవరం గ్రామంలోని పీర్లచావిడి వద్ద గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అల్లర్లు సృష్టించిన తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికల నిర్వహణపై సమావేశం

ప్రజాశక్తి-ఎఎస్పేట

ఎఎస్పేటలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఎన్నికల పోలింగ్ కేంద్రంలో తీసుకోవాల్సిన ఏర్పాట్లపై అవగాహన కల్పించినట్లు తహశీల్దార్ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ ఏర్పాట్లపై బిఎల్ఒ, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఒలకు అవగాహన కల్పించారు.

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి

కావ్యక్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరిన నాయకులు

తెలుగుదేశం నాయకులు తాతా వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీనివాసులు, డాకా శ్రీనివాసులు రెడ్డి, మెట్టుకూరి అమరజీవి రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కావలి పట్టణంలోని 36వ వార్డు వైసిపి నాయకులు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎన్డిఎ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి), మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. కావలి పట్టణంలోని 36వ వార్డు వైసిపి నాయకుడు తొర్డేడ్డి రామకృష్ణ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎంఎల్ఎ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) ఆయనకు తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

తెలుగుదేశం నాయకులు మోర్ల చెంచురామయ్య, దినేష్, రఫి, దాసు ఆధ్వర్యంలో కావలి మండలం ఆముదాలదిన్నె పంచాయతీ కొనదిన్నె వైసిపి నాయకులు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) 15 కుటుం బాల వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తాళ్లపాలెం పంచాయతీ బట్లదిన్నె గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, కావలి సొసైటీ మాజీ డైరెక్టర్ బండ్ల వెంకట్రావు, 9వ వార్డు పంచాయతీ మెంబర్ ఉప్పాల రమణమ్మ, అలాగే 30 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎన్డిఎ కూటమి కావలి అసెంబ్లీ ఎంఎల్ఎ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా కావలి నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడి పోయిందని, రోడ్లు అధ్వాన స్థితిలో ఉన్నా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కావలి అభివృద్ధి కావ్య క్రిష్ణారెడ్డితోనే సాధ్యమని నమ్మి, ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి తెలుగుదేశం పార్టీలో చేరామన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న తహశీల్దారు

చెక్పోస్టు వద్ద తహశీల్దారు తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ను తహశీల్దార్ సీతారత్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా నగదు నగలు తగిలిస్తే సీజ్ చేస్తామన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లొద్దు అని పెద్ద మొత్తంలో నగదు ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు. సిఐ వేణు పలు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆమెవెంట ఇఒపిఆర్డి మస్తాన్ ఖాన్ ఉన్నారు.

వైసిపిలోకి 50 కుటుంబాలు చేరిక

ఎంఎల్ఎ ఆధ్వర్యంలో చేరికలు

ప్రజాశక్తి-కావలి

పట్టణంలోని వైకుంఠపురం 35వ వార్డులో వైసిపి నాయకులు ఏగూరి చిన్న పుల్లయ్య, గుడ్లూరు మాల్యాద్రి ఆధ్వర్యంలో టిడిపికి చెందిన మద్దు వెంకట రమణ, పంది వెంకటేశ్వర్లుతోపాటు 50 టిడిపి కుటుంబాలు ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్కుమార్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్కుమార్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపిలో కొత్తగా వచ్చిన అభ్యర్థి ప్రవర్తన సరిగ్గా లేక పోవడంతో వైసిపిలోకి వచ్చామన్నారు. కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తమని ఆకర్షించాయన్నారు. ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్కుమార్ రెడ్డి మంచి మనసున్న వ్యక్తి ఆయనతో ఉండాలని ఆయన గెలిపించుకుంటే మనకి భవిష్యత్తు ఉంటుందని, వైసిపిలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇకనుంచి తనవంతుగా పార్టీ బలోపేతానికి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్కుమార్ రెడ్డి గెలుపునకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని వారు తెలిపారు. తమ వార్డులలో ఎంఎల్ఎకు భారీ మెజార్టీ తీసుకువస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కొండలరావు, వల్లపూ కిషోర్, కుందుర్తి శ్రీనివాసులు, ఈతముక్కల బాలమురళి రెడ్డి, పరుసు మాలాద్రి, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరులో...

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని పురిని పంచాయతీలో గురువారం వైసిపి ఎన్నికల ప్రచారంలో భాగంగా అక్కడికి కావలి రూరల్ మండలం అన్నగారిపాలెంకు చెందిన వైసిపి నాయకులు పులి వెంకటరావు, పులి శివ కోటయ్య, చిక్కర్తి కోటయ్య ఆధ్వర్యంలో టిడిపికి చెందిన నాయకులు వైసిపిలో చేరారు. ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్కుమార్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి సమక్షంలో వైసిపి కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు.

27న బిసిల సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి జగన్మోహన్ రెడ్డి బిసిలకు తగిన ప్రాధాన్యత ఇచ్చారని, ఆయన బిసిల పక్షపాతి అని జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. గురువారం ఆత్మకూరు ఎంఎల్ఎ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జెసిఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిశేషయ్య మాట్లాడుతూ 27న పట్టణంలోని శ్రీధర్ గార్డెన్లో బిసిల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు, ఈ సమావేశానికి నియోజకవర్గంలోని బిసిలందరూ పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా బిసిల జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్రెడ్డి రాష్ట్ర, జిల్లాస్థాయి బిసినాయకులు పాల్గొంటారని తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా బిసిలకు శాసనసభలో డిప్యూటీ సిఎంగా, మంత్రులుగా, పదవులు కట్టబెట్టిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు. ఎస్సి ఎస్టి బిసి మైనార్టీలకు తగిన ప్రాధాన్యత కల్పించారన్నారు. గతంలో చేయని విధంగా అన్ని కులాలకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. బిసిలకు అన్ని విధాలుగా గుర్తింపు తెచ్చి, నామినేటెడ్ పోస్టుల్లో బిసిలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని ప్రజలందరూ ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బిసి నాయకులు మురళీకృష్ణ, అనంతసాగరం ఎంపిపి సంపూర్ణమ్మ, సంగం జెడ్పిటిసి లక్ష్మి, బోయలచిరివెళ్ల సర్పంచ్ వెంకటేశ్వర్లు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 548 / 2023

Karnataka Bank, Brindavanam Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff

Vs

Gonugunta Prasad - Defendant

Notice

To,
Gonugunta Prasad,
S/o **Venkata Narasaiah,** residing at Flat No.303, Green Home Apartments, Bank Colony, B.V.Nagar, Nellore City.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే16-05-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 410 / 2021

UCO Bank, Brindavanam Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff

Vs

Aduru Venkateswarlu - Defendant

Notice

To,
Aduru Venkateswarlu, S/o **Ramanaiah,** residing at Flat No.3525, Block No.E, Y.S.R. Nagar, Kothur, Nellore Bit-1, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే17-05-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the I Addl. Senior Civil Judge : Nellore

I.P.No. 20 / 2024

Mullamreddy Udayabhaskar Reddy, Son of late **Sethurami Reddy,** residing at Koduru Village, T.P. Gudur Mandal, SPSR Nellore District. - Petitioner

Vs

Vellapalem Ramesh Kumar Reddy, Son of **Janardhan Reddy,** residing at Koduru Village, T.P. Gudur Mandal, SPSR Nellore District. - Respondent

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరు తనని ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో I.P.No.20/2024 ను దాఖలు చేసియున్నందున, సదరు ఐ.పి.లో ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే06-05-2024దిన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

వి.నరసింహా రావు, B.A., LL.B.,
జె.శివయ్య, B.A., LL.B.,
పిటిషనరు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.
సెల్: **94903 21158**

స్వతంత్ర అభ్యర్థిగా వెంకయ్య

ప్రజాశక్తి-కోవూరు

నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సేధు మాధవన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో శాశ్వతంగా కొన్ని సమస్యలు పరిష్కారం కాకుండా మిగిలి పోయాయన్నారు. సమీపంలో పెన్నానది నీరు ప్రవహిస్తున్న అనేక గ్రామాల్లో ఆశించిన మేర తాగునీటి సౌకర్యం లేదన్నారు. రైతుల సంక్షేమం కూడా ఈ ప్రభుత్వం ఆశించిన మేర పట్టించు కోలేదన్నారు. దీనిని దష్టిలో పెట్టుకుని తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని. తన నామినేషనుకు వందలాది మంది యువత స్వచ్ఛందంగా రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకయ్య మిత్ర మండలి సభ్యులు, శ్రీపతిరాము, కళ్యాణ్, ఏడుకొండలు, రవీంద్ర, వెంకటేశ్వర్లు, ఉదయ్, పటాన్ బాషా, తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు మండలం ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం ప్రపంచ ఆరోగ్య దినోత్స వాన్ని పురస్కరించుకుని డాక్టర్ నిరంజన్ ఆధ్వర్యంలో ఇనమడుగు పురవీధుల్లో ఆరోగ్య సిబ్బందితో ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా వ్యాధి అనేది దోమ కాటు ద్వారా వస్తుందని, దీనికి దోమల నివారణ ఒక్కటే సరైన మార్గమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని దోమల ని వారణకు గానూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. కార్యక్రమంలో సీహెచ్వి కె. నరసమ్మ, పీహెచ్ఎన్ కృష్ణమ్మ, సూపర్‌వైజర్లు ఇలియాజ్, ఉమామహే శ్వరి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

మిత్ర పక్షాలతో కాంగ్రెస్ పార్టీ పోటీ

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల అభ్యర్థిగా పోటీ చేస్తున్న నారఫరెడ్డి కిరణ్ రెడ్డి గురువారం కోవూరు పురవీధుల్లో సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ "కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడా లంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. గతంలో మూడు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీ భారతదేశాన్ని ఫరి పాలించిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో బాటలు వేసిందన్నారు. ఇందిరాగాంధీ కుటుంబం పార్టీ అభివద్ధి కోసం ప్రాణాలను సైతం తణప్రాయంగా స్వీకరించారన్నారు. అటువంటి ఉత్తమ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు. సీపీఎం, సీపీఐ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని. ఈ ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గానికి తనను గెలిపిస్తే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. అనంతరం ఆయన కోవూరు ఆర్వో కార్యాలయంలో గురువారం మరో సెట్ నామినేషన్ దాఖలా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ వై. శ్రీనివాసులురెడ్డి. బుచ్చి విడవలూరు, కొడవలూరు, కోవూరు, మండల పార్టీ అధ్యక్షుడు బి. కిషోర్, యుగంధర్, హజరత్తయ్య, ఎన్. బుజ్జయ్య, జిల్లా మీడియా ఇన్చార్జి హుస్సేన్ బాషా. సీనియర్ పార్టీ నాయకులు వచ్చా మధు. రహంతుల్లా, కె: మస్తాన్ వామపక్ష నాయకులు శేషయ్య, గోని దయాకర్, గోపాల్, ఎజ్దానీ, ఖాదర్‌బాషా, ఎస్కే బాబు. పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పట్టించుకోని ఎంఎల్ఏ అవసరమా?

ప్రజాశక్తి-కోవూరు

పాతికేళ్లు ఎమ్మెల్యేగా ప్రజాధనం లూటీ చేయడం తప్ప కోవూరు నియోజకవర్గానికి ప్రసన్న ఒరగపెట్టిందేమీ లేదని కోవూరు ఎన్డీఏ అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండలం పల్లాపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలు తీర్చేందుకు తీరికలేని ఎమ్మెల్యేను సాగనంపాలని ప్రజలకు పిలుప ునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులు, ఎంపీటీసీ స్థానాలు ప్రతిపక్ష టిడిపి గెలిస్తే నిధులివ్వని ఈ ప్రభుత్వ వైఖరి చూశాక మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా నియంతత్వంలో ఉన్నామా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గ్రామాల్లో తాగేందుకు సురక్షిత నీళ్లు లేక కలుషిత నీళ్లు తాగి



మాట్లాడుతున్న కోవూరు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ప్రజలు రోగాల బారిన పడుతున్న పట్టించుకోని ఎమ్మెల్యే మనకు అవసరమా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చాక అమలు చేయనున్న సంక్షేమ పథకాల గురించి ఆమె ప్రజలకు వివరించారు. మీరందరు ఆశీర్వదించి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే పల్లాపల్లిలో మూ సేసిన పాఠశాలను పునః ప్రారంభిస్తా మన్నారు. రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తు పై ఓట్లేసి తనను ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజా సేవకే అంకితం

ఇంటింటి ప్రచారంలో వైసిపి నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

:కొద్ది రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైసిపి భారీ విజయం సాధిస్తుందని, గడపగడపకూ ప్రచారంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని వైఎస్సార్సీపీ నేత, పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి సతీమణి సునంద విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం కోవూరు నియోజకవర్గం, విడవలూరు మండలం వావిళ్ల గ్రామంలో హరిణి సొసైటీ చైర్మన్ పెనుబోలు ప్రసాద్ రెడ్డి, పార్టీ నేతలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి పలకరిసస్తూ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేకంగా రూపొందించిన మేనిఫెస్టో ప్రతులు అందజేసి అందులోని అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా తన భర్త విజయసాయిరెడ్డి నిరంతరం పనిచేస్తారన్నారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గంలో ఎయిర్ పోర్టు నిర్మాణం చేపడతారని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేస్తారని, నెల్లూరును గ్రీన్ సిటీగా అభివద్ధి చేస్తారన్నారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీ తప్పక నెరవేరుస్తారన్నారు. నెల్లూరు జిల్లా విజయసాయిరెడ్డి సొంత జిల్లా అని సొంత జిల్లాకు సేవచేసుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుందన్నారు. కోవూరు అభివృద్ధిలో అడుగడుగునా ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి మార్క్ కనిపిస్తోందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారని కొనియాడారు.

కరెంటు ఛార్జీలు తగ్గిస్తాం

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచి, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం వేశారని, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తగ్గిస్తామని నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. 28 డివిజన్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఒకచేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వందరూపాయల లాక్కునే దుర్మార్గపు

ప్రచారంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపా లన్నారు. నేను, నా కుటుంబం మొత్తం నెల్లూరు రూరల్ ప్రజల్నే నమ్ముకొని ఉన్నామన్నారు. మీరు ఆశీర్వది ంచి గెలిపించాలన్నారు. ప్రజలమధ్యనే 24 గంటలునెల్లూరు రూరల్ లోనే ఉంటూ ప్రజాసేవ చేస్తున్నానన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించి, గెలిపించాలన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, చిత్తలూరి సుందర బాబు, అహల్య, చెక్క సాయి సునీల్, దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి:కార్మికుల సంక్షేమం జగన్‌తోనే సాధ్యమని, చంద్రబాబు పాలనలో ఆ వ్యవస్థ నిర్వీర్యమైందని వైఎస్ఆర్‌టియుసి జోనల్ ఇన్‌ఛార్జి నారపరెడ్డి రాజారెడ్డి అన్నారు.గురువారం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం జగన్ మెహన్ రెడ్డి తోనే సాధ్యమని, చంద్రబాబు బాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు కార్మికుల గురించి పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో 15 వేల గ్రామ వార్డు సచివాలయాలను తీసుకొచ్చి లక్షా50 వేల ఉద్యోగాలను యువతను నియమించిన ఘనత జగన్ దేనని అన్నారు. సమావేశంలో కూరపాటి వరప్రసాద్ రెడ్డి, సునీల్ గవాస్కర్ పాల్గొన్నారు.

సర్వేపల్లిలో కాకాణి శకం ముగిసింది

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సర్వేపల్లి నియోజకవర్గంలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి శకం ముగిసిందని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహా న్ రెడ్డి చెప్పారు. గురువారం సోమిరెడ్డి మండలంలోని నరుకూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ ప్రభుత్వం పై, మరి ముఖ్యంగా మంత్రి గోవర్ధన్ రెడ్డిపై విమర్శలు సంధించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో సర్వేపల్లి నియోజ కవర్గానికి మంత్రి గోవర్ధన్ రెడ్డి చేసిన ద్రోహం ప్రజలు మరిచిపోలేక పోతున్నారన్నారు. ప్రయివేటు టోలుగేటు తెరిచి కృష్ణపట్నం పోర్టు నుంచి కంటైనర్ టెర్మినల్ ను తరి మేసి 10 వేల మంది ఉద్యోగుల పొట్టలు కాకాణి కొట్టార ని విమర్శించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, టీడీపీ నాయ కులు పాకం వెంకయ్య, ముత్యాలు శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్ కృష్ణయ్య

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి:సాటిలేని సామాజిక న్యాయం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు.గురువారం నగరంలోని మాగుంట లేఅవుట్‌లోని జిల్లా వైసిపి కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆధాల ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ..దేశంలో బీసీ నాయకులైన సిద్ధరామయ్య స్టాలిన్ నితీష్ లాంటి వారు ముఖ్యమంత్రి అయిన కేవలం ఉత్సవ విగ్రహాలయ్యారన్నారు.

'మద్యం డంప్ వెనుక కాకాణి' హస్తం'

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి:"2014 ఎన్నికల్లోనూ గోవా మందుతో అమాయకులను చంపాడు.. మళ్లీ ఇప్పుడు కూడా లక్షల సీసాలు దించేశాడు.. పంటపాళెం, విరువూరులో దొరికిన మద్యం ఎక్కడిది.. దుకాణాల నుంచి తెచ్చారా. డిస్టలరీస్ నుంచి దించారా." .అని మాజీమంత్రి, సర్వేపల్లి టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. జిల్లా పోలీసు కార్యాలయం వేదికగా ఎస్ఐ శివకృష్ణారెడ్డి, సిఐ రామకృష్ణారెడ్డి మాతో పాటు

మాట్లాడుతున్న సోమిరెడ్డి

మా అనుచరుల సెల్ ఫోన్లు ట్రాక్ చేసే పనిలో ఉన్నారన్నారు. కాకాణికి లబ్ధి చేకూర్చేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఏ అధికారిని వదిలిపెట్టబోనన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యేగా రెండో సారి ఎన్నికై, మంత్రిగా వెలగబెడుతున్నా కాకాణి గోవర్ధన్ రెడ్డి బుద్ధి మారలేదన్నారు. మళ్లీ జనంతో చెత్త మందు తాగించి చంపేందుకు ప్రమాదకరమైన మద్యాన్ని ఊళ్లలోకి దించేశాడన్నారు. ఇప్పటికే సర్వేపల్లి నియోజకవర్గంలో రెండు డంప్‌లు దొరికాయన్నారు. ఒకటి ముత్తుకూరు మండలం, పంటపాళెం, మరొకటి పొదలకూరు మండలం విరువూరులో పంటపాళెంలో మద్యంతో చిక్కిన మారు సుధాకర్ రెడ్డి వైసీపీ కీలక నేతే కాక కాకాణి గోవర్ధన్ రెడ్డికి వ్యాపారంలోనూ టోల్ గేటులోనూ భాగస్తుడని తెలిపారు. సుధాకర్ రెడ్డి వద్ద 4,232 మద్యం సీసాలు దొరికాయన్నారు. వాటిలో వైట్ హాల్ తో పాటు సర్వేపల్లి ఎస్.ఎన్.జే డిస్టలరీలో తయారయ్యే రాయల్ ప్యాలెస్ సీసాలున్నా యన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డికి ప్రయోజనం కలిగించేందుకే భారీఎత్తున మద్యం డంప్ చేశారన్నారు. పంటపాళెం, విరువూరులో బయటపడిన మద్యం నిల్వల కేసుల్లో కాకాణిని బుక్ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.. ఇప్పుడు కూడా పంటపాళెం సుధాకర్ రెడ్డి కానీ విరువూరు రాజగోపాల్ రెడ్డి కానీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదన్నారు. మంత్రికి ఓఎస్‌డిగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓ సరళ అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని మానిటర్ చేస్తూ కాకాణి కోసం చాలా కష్టపడుతోందన్నారు. ఎంపీడీఓల స్థానంలో 20 ఏళ్లుగా ఇక్కడే వివిధ హోదాల్లో పనిచేస్తున్న వారిని నియమించి స్వామి భక్తి ప్రదర్శించు కుంటోందన్నారు.

మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి

ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి

ప్రజాశక్తి-నెల్లూరు : దేశంలో మత విద్వేషారెచ్చగొడుతున్న బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని,సెక్యూలర్ విలువ కోసం నిలబడతామని చెబుతున్న పార్టీలైన సిపిఎం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి పిలుపు నిచ్చారు. గురువారం నెల్లూరు నగర అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్ 13వ డివిజన్ పరిధిలోని కోరవారి కండ్రిగ, మిట్టపాళెం, 9వ డివిజన్ పరిధిలో బంగ్లా తోట, యనమల పాలెం, అల్లీపురం రోడ్డు, మైపాడు గేటు తదితర ప్రాంతాల్లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నిక ల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి.రమాదేవి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో చాలా ప్రమాదకరమైన పరిస్థితులు నెలకొన్న సమయంలో ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ముస్లిములు మనకు శత్రువులని, వారిని దేశం నుంచి వెళ్లిపోయిన రోజు దేశం సౌభాగ్యంతో ఉంటుందంటూ ఉపన్యాసాలు చేస్తూ మత విద్వేషాలను రెచ్చగొట్టి హత్యలు చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుం దన్నారు. ఇటువంటి దుర్మార్గ చర్యలకు పాల్పడుతున్న బిజెపితో రాష్ట్రంలోని టిడిపి జత కట్టిందని విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరి ముస్లిములకు అమలు చేస్తున్న 4 శాతం

ఓటర్లను అభ్యర్థిస్తున్న ఇండియా బ్లాక్ సిపిఎం నగర నియోజకవర్గ అభ్యర్థి మూలం రమేష్

రిజర్వేషన్ విధానాన్ని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రద్దు చేస్తామని ప్రకటించడం దారుణమన్నారు. అసెంబ్లీ స్థానానికి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలను తాము కలిసిన సందర్భంలో స్థానిక సమస్యలు అనేకం తమ దృష్టికి తీసుకొచ్చాయని, ఈ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరాటం చేస్తుందన్నారు. ఇండియా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె.రాజు పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్నారని, పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కె.రాజు ఎన్నికల గుర్తు హస్తం, అసెంబ్లీకి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ నాయకులు మన్నూరు భాస్కరయ్య, ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి అనీల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం నగర కమిటీ నాయకులు కత్తి శ్రీనివాసులు, కట్టా సతీష్ , కిన్నెర కుమార్, ప్రసాద్, సింహగిరి, ఎస్‌కె గౌస్ పీర్, మహిళలు మహాలక్ష్మి, భవాని, దుర్గ, హైమావతి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, చాన్ బాషా, బి.పి.నరసింహ, నగర కమిటీ సభ్యులు చిరంజీవి, చెంగయ్య, శాఖ కార్యదర్శులు సుధాకర్, రత్నయ్య, రఫీ, తిరుపాల్ రెడ్డి, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

పలు డివిజన్లలో ..

నగర అసెంబ్లీ స్థానానికి ఇండియా కూటమి బలపరిచిన సిపిఎం అభ్యర్థి మూలం రమేష్, కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి కె.రాజు గెలుపులను ఆకాంక్షిస్తూ 14,.40, 49,52 డివిజన్లలో ప్రచారం చేశారు.

చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని నారాయణ హాస్పిటల్ వద్ద కొరివి వారి కండ్రిగ, వడ్డిపాలెంలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో చేతి వృత్తిదారుల రాష్ట్ర సమన్వయ కమిటీ కన్వీనర్ మన్నూరు భాస్కరయ్య, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్, జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు, అచ్చి తిరుపాల్, మస్తానయ్య, మధు, మోషే, శీనయ్య పాల్గొన్నారు.

సమిష్టి కృషితో మలేరియా నివారణ

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రభుత్వ అధికారులందరూ సమన్వ యంతో సమిష్టి కృషి చేయడం వల్లనే మలేరియా నివారణ సాధ్యమ వుతుందని, తద్వారా భావితరాలకు మలేరియా లేని సమాజాన్ని అందిం చగలమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య పిలుపు నిచ్చారు. గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అంతటా అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాల యంలో ర్యాలిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి. పెంచలయ్య ,జిల్లా అదనపు వైద్యాధికారి ఖాదర్ వలీ, జిల్లా మలేరియా నియంత్రణ అధికారిణి హుసేనమ్మా లు జెండా వూపి ర్యాలీని ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచం ఎంతో వేగంగా అభివద్ధి చెందుతున్నా ఇంకా మలేరియా మరణాలు జరుగుతున్నాయని, మలేరియా నివారణకు సరైన అవగాహన కల్పించాలని, కలిగి వుండాలని, దోమలు పెరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ, అలాగే దోమలు కుట్టకుండా ప్రజలందరూ తప్పనిసరిగా దోమ తెరలు వాడాలని, నీటి నిల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

'పది' ఫలితాల్లో 'ఎస్‌విఆర్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ : పది' ఫలితాల్లో జాకీర్ హుస్సేన్ నగర్‌లోని ఎస్ వి ఆర్ హైస్కూల్ విద్యార్థులు విజయ దుం దుభి మోగించారు. 590 మార్కులతో ఎ. విజిత మొదటి స్థానంలో నిలిచారు. 589 మార్కు లతో యు.వి. సంతోష్ రెండో స్థానంలో నిలిచారు. 585 మా ర్కుల తో ఎస్.కె హలీమా సాధియా మూడో స్థానంలో సాధించారు. 550 మార్కులపైన 17 మంది 500 నుంచి 550 మధ్యలో ఆరుగురు ఉత్తీర్ణత సాధించారు. మ్యాథ్స్, సైన్సు సోషల్ సబ్జెక్టులలో వందకు వంద మార్కులు, తెలుగులో 99, హిందీలో 98, ఇంగ్లీష్ లో 99 మార్కులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ అందే శ్రీనివాసులు తెలిపారు.శ్రీనివాసులు తెలిపారు. పాధ్యా యులను, విద్యా ర్థులను, తల్లిదండ్రులకు కతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపల్ రమేష్ బాబు, డైరెక్టర్ రాము ఉన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

టిడిపి నేతలతో ఇంటూరి సమావేశం

ప్రజాశక్తి- ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడులో గురువారం మండల టిడిపి నేతలతో కందుకూ నియోజకవర్గ టిడిపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావు సమా వేశమయ్యారు. ఉలవపాడులోని ఓ ఇంట్లో పలువురు నాయకులతో ఆయన చర్చించారు. ఐక్యంగా పనిచేసి వైసిపిని తరిమి కొట్టాలన్నారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రాచగల్లు సుబ్బారావు, ఆవుల నరసింహారావు, సవిడి బోయిన హరిబాబు, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి అమ్మన బ్రోలు రమేష్, మర్రిబోయిన శ్రీహరి, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు మర్రిబోయిన వెంకయ్య, అమ్మన బ్రోలు కిరణ్ ,అమన బ్రోలు శ్రీనివాసులు, మానం శ్రీనివాసులు, పిగిలి శ్రీనివాసులు ,కరేటి గోపాల్ ,మల్లవరపు వెంకటేశ్వర్లు, కాకు సతీష్, కె మదన్మోహన్, నక్క శీను ఉన్నారు.

నేడు ఎల్ఐసి ఏజెంట్ల సమావేశం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు డివిజన్ ఎల్ఐసి ఏజంట్ల సమైఖ్య జనరల్ బాడీ సమావేశం నేడు జరుగుతుందని ఆ యూనియన్ జనరల్ సెక్రటరీ కె. వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు స్థానిక పిచ్చిరెడ్డి కళ్యాణమండపంలో జరిగే ఈ సమావేశానికి ఎల్ఐసి ఏజెంట్ల జాతీయ అధ్యక్షులు రణవీర్ శర్మ, కార్యదర్శి భీమశెట్టి మార్కెండేయలు హాజరవుతారని తెలిపారు. దేశంలో ఎల్ఐసి పరిస్థితి, ఏజెంట్ల ఎదుర్కోంటున్న సమస్యల గురించి ఈ సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. ఏజెంట్లను రూ.15 లక్షలకు గ్రాట్యూటీ పెంచాలని, కుటుంబ సభ్యులకు రూ.15 లక్షలు ఆరోగ్య బీమా కల్పించాలని, అనే అంశాలతోపాటు అనేక విషయాలు చర్చిస్తారన్నారు. ఈ సమావేశానికి డివిజన్ పరిధిలోని చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం నుంచి సుమారు 2 వేల మంది ఏజెంట్లు హాజరవుతారని తెలిపారు.

రేపు చంద్రబాబు నాయుడు రాక

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రేపు జిల్లాలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఆత్మకూరులో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం 6 గంటలకు బుచ్చిరెడ్డిపాళెంలో జరిగే రోడ్ షో బహిరంగ సభల్లో పా ల్గొంటారు. ఆత్మకూరు ఆనం రామనారాయణరెడ్డి, కోవూరు ప్రశాంతిరెడ్డి విజయం ఆకాంక్షిస్తూ ఆయన పర్యటన సాగుతోంది. ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొననున్నారు.

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో

'విశ్వసాయి' విజయకేతనం

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ

జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో విశ్వసాయి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 71 మందికి పైగా జాతీయ స్థాయి ర్యాంకులు సాధించారు. వారంతా జెఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారని ఆ కళాశాల ఛైర్మన్ డాక్టర్ ఎస్ సత్యనారాయణ స్థానిక మాగుంట లే అవుట్‌లోని విశ్వసాయి కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో తెలిపారు. వీరిలో ఎం దివ్యశ్రీ 97.82 పర్సంటైల్ సిహెచ్ .వెంకట యశ్వంత్ 97.52 పర్సంటైల్ సాధించారనిన్నారు. 15 మంది 90 పర్సంటైల్ కంటే ఎక్కువ పర్సంటైల్ సాధించారని తెలిపారు. వీరందరూ మే 26న జరిగే జెఈఈ అడ్వాన్స్ పరీక్షల్లో చక్కని ప్రతిభను కనబరుస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. జాతియ స్థాయిలో 2,199వ ర్యాంకు సాధించిన వై . మోహన్, వివిధ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మిఠాయిలు పంచి అభినందనలు తెలిపారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల పర్యవేక్షణ ఈ విజయాలకు కారణమని కళాశాల వైస్ ఛైర్మన్ కష్ణ మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా అధ్యాపక అధ్యాపక, సిబ్బందిని అభి . నందించారు. విశ్వసాయి కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపక ,అధ్యాపకత సిబ్బంది పాల్గొన్నారు.

వి.వి. పాలెం విద్యార్థిని ప్రతిభ

వలేటివారిపాలెం : మండలం కేంద్రమైన వలేటివారి పాలెంలో కండ్లగుంట పూజిత (మూగ) జెఈఈ మెయిన్స్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. ఆ విద్యార్థిని వలేటివా రిపా లెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివింది. ఇంటర్ ఒంగోలు లోని శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాలలో చదివింది. జెఈఈ మెయిన్స్ లో1423 ర్యాంకు సాధించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఉపా ధ్యాయులు, గ్రామస్తులు ఆ విద్యార్థినిని అభినందించారు.

సత్తాచాటిన 'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థులు

ప్రజాశక్తి-కందుకూరు

జెఈఈ మెయిన్స్ ఫలితాలలో కందుకూరు బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ ఐఐటి, మెడికల్ అకాడమి విద్యార్థులు సత్తా చాటారు. పాలేటి చందు ఆల్ ఇండియా ర్యాంక్ (181) అలాగే టాప్ పర్సంటైల్స్ సాధించిన విద్యార్థులు ఎ శ్యామ్ శిద్విలాస్ (97.72) ఎస్‌కె నజీర్ బాషా (92.35) ఎం శివాత్మిక (89.69) సిహెచ్ కౌశిక్ (87.24)యు బ్రహ్మ తేజ (85.75)అంతేకాక అన్ని విభాగాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు.ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులను,కషి చేసిన అధ్యా పకులను, తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించిన బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి కృషి : ఆర్ కృష్ణయ్య

ప్రజాశక్తి-కందుకూరు : బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తూ వారిపక్షపాతిగా నెల్లూరు పార్లమెంట్ వైసిపి అభ్యర్థి విజయ సాయి రెడ్డి నిలిచారని రాజ్యసభ సభ్యులు ఆర్ కష్ణయ్య పేర్కొనా్రను. గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంట్లో బిసి, ఎస్‌సి, ఎస్‌టిల పక్షాన విజయ్ సాయి రెడ్డి మాట్లాడుతున్నారని తెలిపారు. జగన్ లాంటి ముఖ్యమంత్రి కావాలని ఇతర రాష్ట్రాలలో ఉన్న నాయకులు కోరుకుంటున్నారని కష్ణయ్య చెప్పారు. అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నాయకులకు గౌరవం ఇచ్చారన్నారు. రానున్న రోజుల్లో కార్పొరేషన్లో ద్వారా సబ్సిడీ రుణాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. జగన్ ప్రభుత్వ హయాంలో అమ్మఒడి లాంటి అనేక పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. . నెల్లూరు జిల్లాలో కందుకూరు కలిపే విషయంలో విజయ్ సాయి రెడ్డికి ఎలాంటి సంబంధం లేదు. తెలిసి తెలియకుండా అవగాహన లేకుండా కందుకూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగే శ్వరరావు మాట్లాడడం మంచి పద్ధతి కాదన్నారు. వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి బుర్రా మధు సూదన్ యాదవ్ మా ట్లాడుతూ కందుకూరు గతంలో ఎక్కడుందో తెలుసుకొని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడాలని హితవు పలికారు.అవాకులు చవాకులు పేలుతున్న ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తాడని ఆయన చెప్పారు.

మాట్లాడుతున్న ఆర్ కృష్ణయ్య